సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
శుక్రవారం, జూలై 05, 2024
డిజిటల్



# నేత కార్మికులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దు

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



చేనేతలకు చేతినిండా పని కల్పించేందుకు ముందుకు వెళుతున్నాం

సమస్యల పరిష్కారంపై సీఎం ప్రత్యేక దృష్టి

టెక్స్‌టైల్స్ పార్కు లో యజమానులతో సమావేశంలో విప్


2 లో

# టెండర్‌కు అడ్డదారులు

- ఈవో, ప్రధాన పూజారిలు టెండర్ దారులకు బెదిరింపులు
- గతేడాది టెండర్ రూ.10.28 లక్షలు
- ఇపుడు రూ.8.52 లక్షలు మాత్రమే
- బినామీకి ఇప్పించుకున్న ఈవో
- గత టెండర్ కంటే రూ. 1.76 తక్కువ టెండర్
- నిబంధలనలకు విరుద్ధంగా పాట
- గతేడాది కంటే 5 శాతం అదనంగా ఇస్తేనే టెండర్ ఇవ్వాలి
- ఇవేవీ పాటించని ఈవో, సిబ్బంది

గుంజేడు ఈవో అవినీతి, అక్రమాలకు అంతే లేదు

3 లో



## సిరిసిల్ల పట్టణ సీఐగా కృష్ణ

సిరిసిల్ల పట్టణ సీఐగా కే కృష్ణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎస్పీ అఖిల్ మహాజన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించారు. విధి నిర్వహణలో అందరి సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.

- తెలంగాణ ప్రభ (సిరిసిల్ల)



సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ
WANTED
సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్: 99854 44342

# నేత కార్మికులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దు

- చేనేతలకు చేతినిండా పని కల్పించేందుకు ముందుకు వెళుతున్నాం
- సమస్య పరిష్కారంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి
- టెక్స్‌టైల్స్ పార్కు లో యజమానులతో సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీనివాస్



**తెలంగాణ ప్రభ (తంగళ్ళపల్లి) :** నేత కార్మికులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. తంగళ్లపల్లి మండలం లోని బద్దేనపల్లి టెక్స్టైల్ పార్కు లో యజమానులతో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విప్ టెక్స్టైల్ పార్కులో ప్రస్తుత పరిస్థితి ఏమిటి? ఎన్ని పరిశ్రమల్లో క్లాత్ ఉత్పత్తి అవుతుంది? ఎందరికి ఉపాధి కల్పిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.అనంతరం టెక్స్టైల్ పార్కులోని ఒక పరిశ్రమలో క్లాత్ ఉత్పత్తి విధానాన్ని పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. సిరిసిల్ల లోని నేత కార్మికుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. కార్మికులకు ఉపాధి చేతి నిండా పని కల్పించడమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని వివరించారు. ఈ క్రమంలో టెక్స్టైల్ పార్కులోని యజమానులతో సమీక్ష సమావేశం నిర్వహించామని పేర్కొన్నారు. నేత కార్మికుల సమస్య పై సమగ్రంగా అధ్యయనం చేసిన తరువాతనే పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఆలోచన చేస్తున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా పలువురు యజమానులు మాట్లాడారు. తమకు విద్యుత్ బిల్లులో 50 శాతం సబ్సిడీ ఇవ్వాలని, పరిశ్రమల ఏర్పాటుకు ఎన్ఓసీ ఇప్పించాలని, కామన్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని తదితర అంశాలను విప్ దృష్టికి వారు తీసుకెళ్లారు. దీంతో విప్ స్పందిస్తూ ఈ విషయాలన్నీ సీఎం రేవంత్ రెడ్డి, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్ళి చర్చిస్తామని స్పష్టం చేశారు. నేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకం కాదని, యజమానులకు సైతం బకాయిలు విడతల వారీగా విడుదల చేయిస్తున్నామని తెలిపారు. నేత కార్మికుల సమస్యలు, భవిషత్ కార్యాచరణ పై చరించేందుకు త్వరలో అన్ని సంఘాల నాయకులు, కార్మికులు, యజమానులు, ఆసాములతో సమావేశం ఏర్పాటు చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. సమావేశంలో చేనేత జౌళి శాఖ ఆర్ డీడీ వెంకట్రావు, ఏడీ సాగర్ తదితరులు పాల్గొన్నారు.




## బెల్ట్ షాప్‌లను తొలగించాలి

**తెలంగాణ ప్రభ ( సిరిసిల్ల) :** విచ్చలవిడిగా వెలుస్తున్న బెల్ట్ షాపులను తొలగించి నిర్వాహకులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఏఐఎఫ్టియు నాయకులు సోమిశెట్టి దశరథం డిమాండ్ చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ అధికారులకు బెల్ట్ షాప్ లపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. విచ్చలవిడిగా మద్యం అమ్మకాల వల్ల పేద మధ్యతరగతి ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మద్యం విక్రయాలను నియంత్రించి బెల్ట్ షాప్ నిర్వాహకులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో ఏఐఎఫ్టీయు నాయకులు సలేంద్ర ఎల్లయ్య, బొద్దుల శ్రీహరి, లక్ష్మణ్ పాల్గొన్నారు.



## వీల్‌చైర్ అందించడంపై హర్షం

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** వైకల్యంతో ఇబ్బందులు పడుతున్న దివ్యాంగుడికి వీల్ చైర్ అందించడం పట్ల సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి అధ్యక్షులు బియ్యంకార్ శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణానికి చెందిన పాసికంటి సతీష్ కుమార్ శరీరం చచ్చిబడిపోయి పడుతున్న ఇబ్బందులను జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజా దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎఫ్ ఆర్ వో సంతోష్ కుమార్ ద్వారా బాధితునికి వీల్ చైర్ అందించారని తెలిపారు. సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కుసుమ గణేష్, జిల్లా దివ్యాంగుల సంఘం కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.



## రాహుల్ దిష్టిబొమ్మ దహనం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు వేముల నవీన్ ఆధ్వర్యం లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఇటీవల జరిగిన సమావేశాల్లో రాహుల్ గాంధీ హిందువులపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మను దహనం చేసినట్లు పార్టీ మండల అధ్యక్షుడు వేముల నవీన్ తెలిపారు. రాహుల్ గాంధీ వెంటనే హిందువులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నా రు. లేదంటే బీజేపీ ఆధ్వర్యంలో మరిన్ని నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు మామిడి శ్రీనివాస్, కమ్మరి వేణు, మామిడి రవి, ఆకుల నరేష్, చాకలి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## అందరికి అందుబాటులో ఉండేది బస్తీ ప్రాథమిక చికిత్స కేంద్రం

### వైద్యులు సమయపాలన పాటించి రోగులకు అందుబాటులో ఉండాలి

### బీఆర్ఎస్ నాయకులు సురేష్ రెడ్డి

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** సూరారం కాలనీ, రాజీవ్ గృహకల్ప లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సురేష్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.అలాగే చికిత్సకు వెళ్లిన వారికి అన్ని సౌకర్యాలు అందిస్తున్నారా, టాబ్లెట్ లు, వైద్య పరీక్షలు సరిగా చేస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు చేస్తున్న కృషి సేవ చాలా గొప్పది, దేవుని తర్వాత నమ్మేది ఒక డాక్టర్ ను మాత్రమే అని సురేష్ అన్నారు.పేదలకు మెరుగైన వైద్యం అందిచలానే ఉద్యేశం తో బస్తీ దవఖానలను కూడా గత తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమం లో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, రాజీవ్ గృహ కల్ప అధ్యక్షులు శివాజీ, వెంకట్ రెడ్డి, కృష్ణ రెడ్డి స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.


## గ్రామ మహిళా ఐక్య సంఘ భవనం ప్రారంభం

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** కోరుట్ల మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ మహిళా ఐక్య సంఘ భవనాన్ని ఎంపీటీసీ గుగ్గిళ్ళ ప్రియాంక ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ గ్రామంలోని మహిళా సంఘ సభ్యులకు సమావేశాలు నిర్వహించడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉద్దేశంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం నిధులతో రూ.10 లక్షలతో నిర్మించిన మహిళ సంఘ భవనాన్ని ప్రారంభించారు. ఈ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మహిళా సంఘ భవన నిర్మాణం పూర్తి చేసిన ఎంపీటీసీ ప్రియాంకకు మహిళా సంఘ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ళ సురేష్ గౌడ్, నాయకులు ముక్కెర లింబాద్రి, కరిపే నరేష్, గోపు సురేష్, కార్తీక్ , అంజయ్య, గోవర్ధన్, మహిళా సంఘ సీఏలు సమీనా, మాధురి, మహిళా సంఘ నాయకులు పద్మ, సుప్రియ, పల్లవి, కల్పన, స్రవంతి , రాధా తదితరులు పాల్గొన్నారు.



# టెండర్‌కు అడ్డదారులు

- ఈవో, ప్రధాన పూజారిలు టెండర్ దారులకు బెదిరింపులు
- గతేడాది టెండర్ రూ.10.28 లక్షలు
- ఇప్పుడు రూ.8.52 లక్షలు మాత్రమే
- బినామీకి ఇప్పించుకున్న ఈవో
- గత టెండర్ కంటే రూ. 1.76 తక్కువ టెండర్
- నిబంధలనలకు విరుద్ధంగా పాట
- గతేడాది కంటే 5 శాతం అదనంగా ఇస్తేనే టెండర్ ఇవ్వాలి
- ఇవేవీ పాటించని ఈవో, సిబ్బంది
- గుంజేడు ఈవో అవినీతి, అక్రమాలకు అంతే లేదు






**తెలంగాణ ప్రభ, వరంగల్ :** గుంజేడు ఈవో, ప్రధాన పూజారి అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు కొనసాగుతూనే ఉన్నాయి. టెండర్ దారులను టెండర్ లో పాల్గొనకుండా బెదిరింపులకు పాల్పడ్డాడు. 'టెండర్ వద్దకు వస్తే మర్యాదగా ఉండదు.. టెండర్ పాటను ఎందుకు పెంచుతున్నారు. మాకు తెలియదా.. ఎంతకు పాడాలో.. ఎంతకు పాడకూడదో. మీరు వచ్చి పాటను పెంచి ఆగమాగం చేస్తున్నరు' అంటూ టెండర్ దారులపై ఈవో, ప్రధాన పూజారి నర్సయ్యలు విరుచుకుపడ్డారు. తాను అనుకున్న విధంగా ఈవో తన బినామీలకు ఇప్పించుకునేందుకు నెల రోజులుగా ఆయన పన్నిక కుట్ర ఫలించింది. ఏడు సార్లు వాయిదా వేయించి చివరికి తనకు అనుకూలంగా మలుచుకున్నాడు. గతేడాది కంటే తక్కువలో టెండర్ హక్కులను సొంతం చేసుకున్నాడు. నిబంధలనకు విరుద్ధంగా టెండర్ పాట సాగింది. గతేడాది పాట కంటే అదనంగా ఐదు శాతానికి పైగా వస్తేనే హక్కులు కేటాయించాలి. కానీ, ఈవోకు దేవాదాయ శాఖలో ఉన్న పలుకుబడి, పరపతితో గతేడాది కంటే రూ.1.76 లక్షలకు తక్కువకు దక్కించుకుని టెండర్ హక్కులను దక్కించుకోక ముందే ఈ నగదును వెనకేసుకున్నాడు. బినామీల పేరిట కేవలం రూ.8.52 లక్షలకే టెండర్ ను చేజిక్కించుకున్నాడు.

**గతేడాది రూ.10.28 లక్షలు..**
**ఇప్పుడు రూ.8.52 లక్షలే..**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని గుంజేడు జాతర అవినీతి, అక్రమాలకు అడ్డాగా మారింది. ఈవో తన బినామీలకు తక్కువ ధరకే టెండర్ ను ఇప్పించుకునేందుకు టెండర్ దారులను రానివ్వకుండా బెదిరింపులకు పాల్పడ్డాడు. వారు రాక పోవడంతో సిబ్బందితో కుమ్మక్కైన పెద్దమనిషి ఆయన అనుకున్నట్టుగానే గతేడాది కంటే తక్కువకు టెండర్ హక్కులు తన వారికి కట్టబెట్టాడు. గతేడాది కొబ్బరికాయలు, పూజా సామగ్రి కలిపి రూ.10.28 లక్షలకు పోతే.. ప్రస్తుతం మాత్రం రూ.8.52 లక్షలకే ఇచ్చేశారు. దీని ద్వారా ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి పడుతోంది. రూ.1.76 లక్షలు గతేడాది కంటే తక్కువగా నమోదైంది. దీనికంతటికీ ఈవో దౌర్జన్య వ్యవహారశైలే కారణం. ఆయన బెదిరింపులకు సదరు టెండర్ దారులు పాటకు హాజరు కూడా కాలేదు. బినామీ పేరిట దక్కించుకున్న ఈవో ఇప్పటికే రూ.1.76 లక్షలను వెనుకేసుకున్నాడు.

**నిబంధనలు ఏం చెబుతున్నాయి..**

వాస్తవానికి దేవాదాయ శాఖ నిబంధనల మేరకు ఆలయ పరిధిలోని ఏ టెండర్ అయినా.. గతేడాది కంటే అధిక పాట వస్తేనే ఇవ్వాలనేది నిబంధన. అధికం కాకపోయినా.. కనీసం గతేడాది టెండర్ దక్కించుకున్న వారి కంటే తక్కువలో తక్కువగా ఐదు శాతం అధికంగా టెండర్ పాడాలి. లేదంటే టెండర్ ను వాయిదా వేయాలి. టెండర్ పాట పాడేందుకు సిద్ధంగా ఉన్న వారిని బెదిరించి ఈవో ఇష్టారీతిన వ్యవహరించారు.

**నిబంధనలు పాటించని సిబ్బంది**

గుంజేడు ఈవో, సిబ్బందితో కుమ్మక్కై నిబంధనలకు మంగళం పాడారు. వరంగల్ లోని దేవాదాయ శాఖ కార్యాలయంలో బుధవారం టెండర్ నిర్వహించారు. ఈయన బెదిరింపులకు కొందరు ఆగిపోయినా.. కొందరు వచ్చారు. వారి పాటను లెక్కలోనికి తీసుకోకుండా ముందుగానే శాఖ సిబ్బందితో అవగాహన ఒప్పందానికి వచ్చారు. వీరు పాడిన పాటను కూడా వారు పరిగణలోకి తీసుకోలేదు. ఈవో బినామీలు పాడిన పాటను మాత్రం వెంటనే అందుకుని వారికి టెండర్ దక్కే విధంగా అన్ని వ్యవహారాలను సిబ్బంది చాకచక్యంగా చక్కబెట్టారు. ఇదంతా జరుగుతున్నా.. వచ్చిన టెండర్ దారులు చూస్తూ ఉండడం తప్పా ఏమీ చేయలేకపోయారు.

## దేవాదాయ శాఖ స్పందనేంటి.?

గుంజేడు ఈవో వ్యవహారం వివాదాస్పదంగా ఉన్నా.. దేవాదాయ శాఖ మాత్రం పట్టించుకోనట్టుగానే వ్యవహరిస్తోంది. ఏమైనా మాట్లాడితే తన సర్వీసు మరో 16 నెలలు మాత్రమే ఉంది. ఏం చేసుకుంటారో చేసుకో పో.. అంటూ దురుసుగా ఆయన సమాధానమిస్తున్నారు. ఇటువంటి బరితెగించిన ఈవోను శాఖా పరమైన చర్యలు తీసుకునేందుకు అధికారులు ఎందుకు వెనుకముందు ఆడుతున్నారో అర్థం కాని పరిస్థితి. ఇప్పటికే ఈయనపై దేవాదాయ శాఖ కమిషనర్ కు ప్రసాద్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. ఈయన అవినీతి, అక్రమాలపై చర్యలు తీసుకోవాలని, అక్రమాస్తులను జప్తు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. కంప్లైంట్ ఇచ్చి వారం రోజులు అవుతున్నా.. ఆయనపై ఇంత వరకు విచారణ కానీ, చర్యలు కానీ లేవు. ఈ లెక్కన ఆయన చాలా పెద్ద ఎత్తున పైరవీలు నడుపుతూ తన అవినీతి సామ్రాజ్యాన్ని కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది.

# ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలతో సమీక్ష

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే కార్యక్రమంలో భాగంగా ఆశా కార్యకర్తలతో పాటు ఆరోగ్య సిబ్బందికి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ నెల డెంగ్యూ మాసం కావడంతో ఆరోగ్య సిబ్బంది గ్రామాలలో విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. సమయపాలన పాటించి, సీసనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. తమ నివేదికలను సకాలంలో ఆన్లైన్ చేయాలని సూచించారు. గ్రామాలలో నిర్వహించే ప్రతీ ఫ్రై డే డ్రై కార్యక్రమం సక్రమంగా చేయాలని ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ తెలిపారు.గ్రామాలలో కనబడిన లార్వా వెంటనే తొలగించాలని సూచించారు. గ్రామస్థులకు సీసనల్ వ్యాధులు, వ్యక్తిగత పరిశుభ్రత, అతిసారా పైన పూర్తి అవగాహనా కలిగించాలని తెలిపారు, గ్రామాలలో ప్రతి రోజు పరిసరాల పరిశుభ్రత పైన పరిశీలన చేయాలన్నారు.గ్రామాలలో వివిధ శాఖల సమన్వయంతో ముందుకు వెళ్ళాలన్నారు. ఈ నెలలో నిర్వహించే పురుషుల వాసెక్టామీ ఆపరేషన్ కు ప్రేరణ మోటివేషన్ చేయాలని తెలిపారు. ప్రతి గర్భిణీ, బాలింత తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించే విదంగా బిడ్డకు బిడ్డకు ఎడమ ఉండాలనీ, క్షేత్ర స్థాయిలో ప్రతి గర్భిణీకి, బాలింతకు తెలియ చేయాలని సిబ్బందికి తెలియజేశారు. ఈ నెల 1వ తేది నుండి ఆగష్టు 31 వరకు 0–5 వయసు గల పిల్లల గృహాలు సందర్శించి అతిసారా పైన తల్లిదండ్రులకు అవగాహనా కలిగించి, బిడ్డలందరు ఆరోగ్యంగా ఉండే విదంగా చూడాలన్నారు. వహో జనుల బిసిజి వాక్సిన్ సర్వే ఈ నెలలో పూర్తిగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి, సాయికుమారి,ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



# ఆదాయపన్నుపై అవగాహన

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో సీనియర్ సిటీజేన్లకు,పెన్షనర్లకు,వివిధ వర్గాల వారికి ఆదాయపు పన్ను రిటర్నుల దాఖలు చేసేందుకు అవగాహన కల్పించారు. జగిత్యాల పట్టణంలో గురువారం రోజున అసోసియేషన్ కార్యాలయంలో టీ పెన్షనర్స్,సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఐటి రిటర్న్ లు ఫైల్ చేస్తే కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణం కోసం లేదా వీసా కోసం దరఖాస్తు సమయంలోనూ పన్ను రిటర్నులు ఉపయోగ పడుతాయన్నారు. వ్యాపారుల కోసం, ప్రభుత్వ టెండర్ల కోసం బిడ్డింగ్ చేయాలన్నా ఐటిఆర్ ఫైల్ చేయడం కీలకమన్నారు. ఫైల్ తో సమగ్ర ఆదాయ వివరాలు మీ దగ్గర ఉంటాయని, ఇది ఒక రకంగా ఆర్థిక నిర్ణయాలు తీసు కోవడంలో అవసరమన్నారు. ఆదాయం, మూలధన లాభాలు, తడితరాలపైన నిబంధనల మేరకు పన్ను చెల్లించాల్సి ఉంటుందన్నారు. కొన్ని సందర్భాల్లో మనం అదనపు పన్నులు చెల్లించినప్పుడు వాటిని తిరిగి పొందాలనంటే ఐటీఆర్‌లు ఫైల్ చేయాలన్నారు. సకాలంలో ఐటీఆర్‌లు ఫైల్ చేయని వారికి జరిమానా పడుతుందన్నారు. ఐటీఆర్ ఫైల్ చేసి ప్రయోజనాలు పొందాలని హరి అశోక్ కుమార్ సూచించారు. కార్యక్రమంలో టీ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా సహాయ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్ ఉపాధ్యక్షుడు ప్రకాష్ రావు, సంయుక్త కార్యదర్శి దిండిగాల విట్టల్, డి.యాకూబ్, సత్యనారాయణ, పబ్బా శివానందం,వివిధ సంఘాల మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి

## కొమురయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన కురుమ సంఘం నాయకులు



**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు కురుమ సంఘం కమీటీ సభ్యులు. జగద్గిరిగుట్ట డివిజన్ లో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుత్బుల్లాపూర్ కురుమ సంఘం అధ్యక్షులు పాల కృష్ణ, సెక్రటరీ కుంటి మల్లేష్, ప్రతాప్, దుర్గయ్య పాలొన్నారు. ఈ సందర్భంగా పాల కృష్ణ, కుంటి మల్లేష్ మాట్లాడుతూ నిజాం రాజుల దుష్పరిపాలన నుండి ప్రజలను రక్షించి నిజాములకు తొత్తులుగా మారి దొరలు దోపిడి చేస్తూ, దొరలు ప్రైవేట్ సైన్యమైన రజాకార్ల కామం, రక్తదాహం నుంచి ప్రజల విముక్తి కోసం రాజీలేని పోరాటం చేసి ప్రాణాల్పరించిన దొడ్డి కొమురయ్య త్యాగధనులను మరిచి పోతే చరిత్ర క్షమించదని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడైన, దొడ్డి కొమురయ్యను అమెరికాలోని చరిత్రకారులు కూడా కొనియాడుతుంటే, మన ఛాతీ గర్వంతో ఉప్పొంగిపోతుందని గర్వించారు. కడవెండి, పాలకుర్తి, దేవరుప్పుల, వీర భైరాన్ పల్లి, కూటిగల్లు, నర్మెట, ధర్మపురం తండా, మొండ్రాయి, కొలుకొండ, పరకాల, ఖిలా వరంగల్ వంటి వేల గ్రామాల నేల.. వీరుల రక్తంతో తడిసి అంగుళం అంగుళం పునీతమైందని, తెలంగాణ రైతుల పోరాట పటిమను వెయ్యి కలాలు, లక్ష గళాలు ఎలుగెత్తి కీర్తించాయిని గుర్తు చేశారు. చివరికి సాయుధ పోరాటాన్ని అణిచివేసిన సైన్యాధికారులు సైతం రైతాంగ యోధుల శౌర్యాన్ని త్యాగనిరతిని తమ రహస్య నివేదికల్లో కొనియాడితే.. ఆ పత్రాలను ఇటీవల వెలికితీసి అమెరికాలోని ఫెయిర్ ఫీల్డ్ యూనివర్సిటీ 'ఫ్రం రాజ్ టు రిపబ్లిక్' పేరుతో పుస్తకం ముద్రించిందన్నారు. ఇంత అసమాన పోరాట పటిమకు నాంది పలికిన దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి ఏర్పాటు చేసిన జగద్గిరిగుట్ట కురుమ సంఘం సభ్యులకు అభినందన తెలిపారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట కురుమ సంఘం అధ్యక్షులు కొడే నర్సింలు, సెక్రటరీ దేవరి మల్లేష్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జువ్వాడి నర్సింగరావు జన్మదిన వేడుకలు

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** కాంగ్రెస్ ధ్రువతార, మాజీ మంత్రి వర్యులు అభివృద్ధి ప్రదాత స్వర్గీయ జువ్వాడి ర త్నాకర్ రావు ఆశయ సాధకులు, ప్రజాప్రభుత్వ ప్రతినిధి కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు జన్మదినం సందర్భంగా కోరుట్ల పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోరుట్ల జువ్వాడి భవన్‌లో కేక్ కట్ చేసి, సీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కోరుట్ల పట్టణ పరిసరాల్లోని నిరాశ్రయులకు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, పట్టణ కాంగ్రెస్ సహాయ కార్యదర్శి చిట్మేల రంజిత్ గుప్తాల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. నివేదిత ఆశ్రమంలోని వృద్ధులకు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ అన్నదానం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తిరుమల గంగాధర్, కొంతం రాజం,అబ్దుల్ నయీమ్, మచ్చ కవిత, పేరుమండ్ల సత్యనారాయణ ,మ్యాకల నర్సయ్య, దండవేని వెంకట్, ఎంభేరి సత్యనారాయణ, చిట్మేల రంజిత్ గుప్తా, రీజ్జు పాషా, శ్రీరాముల అమరేందర్ కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం, పుప్పాల ప్రభాకర్, గుండోజి శ్రీనివాస్, ఎండీ అన్వర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వాసిం, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, చిలువేరీ విజయ్ కుమార్, కటుకం దివాకర్, నజ్జు భాయ్, చిట్యాల లక్ష్మినారాయణ, రియాజ్, చింత రూపలత, చింత అశోక్, తెడ్డు విజయ్, నజీమ్, పసుల కృష్ణ ప్రసాద్, అబ్దుల్ రషీద్, జక్కుల ప్రసాద్, ముజ్జు, కౌన్సిలర్ అన్వర్, కండ్ల నరేష్, పెండెం రమేష్, చిట్యాల సందీప్, పోతుగంటి శంకర్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు సోగ్రాభి అబ్దుల్ ఖయ్యూం, రియాజ్ బలిజ శివ, శాకిల్, అల్లాడి శ్రీనివాస్, నేతి శ్రీనివాస్, నెమురి భూమయ్య, అక్బర్, దశరథం, రఫియుద్దీన్, తునీకి సాయి, ముత్యాల గంగాధర్, అయిండ్ల గణేష్, ఎడ్ల రమేష్, పోగుల భూమయ్య, ముల్క ప్రసాద్, బర్లా ప్రభాకర్, కాశిరెడ్డి, లక్ష్మణ్, రామ్ ప్రసాద్ పాల్గొన్నారు.

**అన్నదాన కార్యక్రమం**

కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు పుట్టిన రోజు సందర్భంగా కోరుట్ల పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి రిజ్వాన్ పాషా అన్నదానం చేశారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, కౌన్సిలర్, యం ఏ నయీం,నాగభూషణం, కోరుట్ల మండల అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ, కోరుట్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, కోరుట్ల పట్టణ మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, ఏంబేరి సత్యనారాయణ, వెంకటేష్, కాశిరెడ్డి, ముల్క ప్రసాద్, పోతుగంటి శంకర్ గౌడ్, ముహమ్మద్ ముజ్జు, గణేష్, గంగాధర్, సృజన్, లక్ష్మి నారాయణ, అమరేందర్, భూమయ్య, దివాకర్, గణేష్, విజయ్, ఎడ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

**రక్తదాన శిబిరం**

మెటుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈరోజు కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు పుట్టినరోజు పురస్కరించుకొని పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు అనంతరం రక్తదాన కార్యక్రమం చేశారు. మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరు మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్ ,కౌన్సిలర్ యామ రాజయ్య , మర్రి సహదేవ్, కోఆప్షన్ మాజీ వైస్ చైర్మన్ మార్గం గంగాధర్ మాధవరెడ్డి, కొమ్ముల సంతోష్ రెడ్డి , చర్లపల్లి రాజేశ్వర గౌడ్, యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, ముఖీమ్ , పిప్పెర రాజేష్, దుర్గం శేఖర్ , తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ,తెడ్డు సురక్ష ఆనందు సోమిరెడ్డి శివ సుంక ప్రసాద్, సంజీవ్ , కంబ సురేష్, రామానుజన్, పుల్ల రాజాగౌడ్, గోపిడి శ్రీనివాస్, శంకర్, చరణ్ సింగ్, బుర్ర మహేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద**


కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు జన్మదినం సందర్భంగా గురువారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బలిజ రాజారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకులు కట్ చేసి, స్వీట్లను పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో కౌన్సిలర్లు మోర్తాడ్ లక్ష్మీనారాయణ, గుండోజి శ్రీనివాస్, నాయకులు చింతకింది రాంప్రసాద్, ఉయ్యాల శోభన్, కొంతం నవీన్, ధనని లక్ష్మణ్, సిరికొండ రాములు, మైస రాజేష్, బలిజ శివకుమార్, చిట్యాల సందీప్, ఉయ్యాల మాదేశ్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

**ఖతర్‌లో..**

గల్ఫ్ దేశం ఖతర్ లో ఘనంగా కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు జన్మదిన వేడుకలు మాజీ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు ఆశయాల సాధన కోసం అధికారం లేకున్నా పదవితో కానీ సంబంధం లేకుండా ప్రజలే తన కుటుంబంగా భావిస్తూ,ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ, కోరుట్ల నియోజకవర్గం వ్యాప్తంగా గత బిఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యం,అసమర్థత వల్ల ఎన్నో అభివృద్ధి పనులు కేవలం శిలాఫలకాలకు మాత్రమే పరిమితం అవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ, తీవ్ర స్థాయిలో పోరాటం చేసి పనులు త్వరితగతిన పూర్తి అయ్యి ప్రజలకు వినియోగంలోకి వచ్చే విధంగా కృషి చేసిన వ్యక్తి జువ్వాడి నర్సింగరావు అన్నారు. అన్ని వర్గాల ప్రజల సేవలో తనదైన శైలిలో ముందుకెళ్తున్న కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు జన్మదినం సందర్భంగా గల్ఫ్ దేశం ఖతర్ లో యూత్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి వీరాభీమాని కోరుట్ల మండలం వెంకటాపూర్ ముహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముహమ్మద్ నసీర్ మిత్ర బృందం పాల్గొన్నారు.

**ఆంజనేయస్వామికి పూజలు**

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా శ్రీఆంజనేయ స్వామి దేవాలయ అధ్యక్షులు గుంటుక జ్ఞానేశ్వర్, కౌన్సిలర్ మోర్తాడు లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడెపు మధు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యం గౌడ్, ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## జెడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణుకు సన్మానం

**తెలంగాణ ప్రభ (ఇల్లంతకుంట) :** రాజన్న సిరిసిల్ల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శ్రీ సిద్ధం వేణు,ఐదేళ్ల పదవీ కాలం పూర్తయిన సందర్భంగా , ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొత్తూర్ తాజా మాజీ సర్పంచ్ సిద్ధం శ్రీనివాస్,మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మల్లెంకి శ్రీనివాస్, ఇల్లంతకుంటమాజీ మార్కెట్ కమిటీ డైరక్టర్ ప్రశాంత్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్నం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## కోటగిరి ప్రత్యేక అధికారిగా డీఎల్పీఓ సాయిబాబా

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల ప్రజా పరిషత్ ఎంపీపీ, ఎంపీటీసీల పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగింది. కోటగిరి మండలానికి ప్రత్యేక అధికారిక బోధన్ డివిజన్ పంచాయతీ అధికారి సాయిబాబాను గురువారం నియమించి, మండల పరిషత్ కార్యాలయ బాధ్యతలను స్వీకరించడం జరిగిందని మండల అభివృద్ధి అధికారి కె.ఆర్. మనోహర్ రెడ్డి తెలిపారు. ప్రత్యేక అధికారికి కార్యాలయ సిబ్బంది పూలమాల వేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ విట్టల్, ఏపీవో రమణ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## దిష్టిబొమ్మ దహనం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పార్లమెంట్ సమావేశంలో రాహుల్ గాంధీ హిందువుల పట్ల చేసిన వ్యాఖ్యలకు హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయంటూ మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేశారు.రాహుల్ గాంధీ వెంటనే హిందువులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లెని యెడల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మరిన్ని నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ప్రకాష్ పటేల్, బిజెపి నాయకులు మక్కయ్య, అశోక్ బజరంగ్ హనుమాన్లు, హరి, గోవింద్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.




# పనిని ప్రేమిస్తానంతే!

ఎలాంటి అబ్బాయైతే నీకు తగినోడు అని అడిగితే ఛీ..పో.. అనే కాలం కాదిది. ఇలా ఉండాలి..అలా ఉండాలి అని వంద కండీషన్లు పెడుతున్నారు అమ్మాయిలు. మామూలు అమ్మాయిల డిమాండ్స్ కు తగ్గ వరుడు దొరకడమే కష్టంగా మారుతున్నది..అలాంటిది సినిమా స్టార్లయితే ఇంకేమైనా ఉందా. సౌతిండియా స్టార్ హీరోయిన్ శృతీహాసన్ ను ఓ నెటిజన్ ఇదే అడిగాడు. మీకు కాబోయే భాగస్వామి ఎలా ఉండాలనుకుంటున్నారని.. 'ఇది 2024.. అమ్మాయిలను ఇలాంటి ప్రశ్నలు అడగడం ఆపేయండి. ఇవి చాలా సిల్లీగా అనిపిస్తాయి. అమ్మాయిలకు ఏది సంతోషాన్నిస్తుందో.. ఆ పనిని చేసుకోనివ్వండి' అని ఠక్కున సమాధానమిచ్చింది. మరి పెళ్లెప్పుడు చేసుకుంటారని ఓ నెటిజన్ అడగ్గా.. 'నేను చేసుకోను సర్' అని ఫన్నీ రిప్లై ఇచ్చారు. సినిమాలతో బిజీగా ఉంటూనే అభిమానులతో ముచ్చటిస్తుంటారు నటి శ్రుతి హాసన్. తాజాగా ఇన్‌స్టాలో తన ఫాలోవర్స్‌తో చిట్‌చాట్ నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రుతి 'ప్రేమ'కు అర్థం చెబుతూ.. అది ఒక అద్భుతమైన భావన అన్నారు. మన జీవితాల్ని నడిపించేది ప్రేమేనని.. ప్రతి ఒక్కరూ తాము చేసే పనిని ప్రేమించాలని సూచించారు. ప్రస్తుతం శ్రుతి సినిమాలతో పాటు ప్రైవేటు ఆల్బమ్స్‌తోనూ పలకరిస్తున్నారు. దర్శకుడు లోకేశ్ కనగరాజ్‌తో కలిసి 'ఇనిమేల్' అంటూ ప్రత్యేక గీతంతో అలరించారు. అలాగే 'డకాయిట్','చెన్నై స్టోరీ'ల్లో నటిస్తున్నారు. 'సెలార్' సీక్వెల్ 'సలార్ 2'లోనూ సందడి చేయనున్నారు.